Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 184 పేజీలు 8 వెల : 5 శనివారం 10 జనవరి 2026


విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## పిఠాపురంలో గొడవలు చేస్తామంటే

# ఏరిపారేస్తా

అవాస్తవాలు వైరల్ చేస్తూ చూస్తూ ఊరుకోను

శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలి


పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలి

పిఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు

ప్రారంభించిన పవన్ కళ్యాణ్

సంక్రాంతి అందరి పండగగా జరుపుకోవాలని పిలుపు

తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం.



2 లో



2 లో

## సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

పండగల విశిష్టతను బాగా చాటాలి

సంక్రాంతి అంటే నాకు ఎంతో ఇష్టం

ఇందిర పుణ్యమా అని రాజకీయాల్లోకి వచ్చా

విశాఖ సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు



2 లో

## ఎపి టెట్ ఫలితాలు విడుదల

## కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా

రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం

రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి




2 లో

చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్ హెచ్చరిక



హైదరాబాద్: మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండి పడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పు కునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమ య్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లా డాలి కానీ వారి భూములు గుంజుకుం టున్న తమ ప్రభుత్వంపై స్పందిం చకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను

మిగతా 2లో

## రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన

మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి

విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్



2 లో



2 లో

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు

బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జనార్



2 లో

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్ గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం



2 లో

ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి

జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం

మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం

ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన

కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం

రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం

తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



2 లో

## మొదలైన సంక్రాంతి ప్రయాణాలు

ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు

బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ

విజయవాడ రహదారిలో

బారులు తీరిన వాహనాలు

# పిఠాపురంలో గొడవలు చేస్తామంటే ఏరిపారేస్తా



కాకినాడ: పపిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు.

పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించనని ఘాటుగా హెచ్చరించారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలన్నారు ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదన్నారు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరిశ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని పవన్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన సొంత నియోజకవర్గం కాకినాడ జిల్లా పిఠాపురంలో పర్యటిస్తున్నారు.. అయితే, స్థానిక అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్.. పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం కమిషనర్ వ్యవహారశైలిని ఆయన తప్పుబట్టారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర పరిస్థితులను చూసి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలు ఇంత చెత్తగా ఉంటే అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయి? నేను అయితే ఇలాంటి చోట ఒక్క రోజు కూడా ఉండలేను. అసలు నేను చీపురు పట్టి రోడ్లు తుడవాలా? అంటూ అధికారులను నిలదీశారు. ఇక, పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణ విఫలమవుతున్న నేపథ్యంలో.. 'గుడ్ మార్నింగ్ పిఠాపురం' కార్యక్రమాన్ని కూడా తానే స్వయంగా నిర్వహించాలా? అని పవన్ తీవ్రంగా ప్రశ్నించారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించడంలో మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా

వ్యవహరిస్తోందని అన్నారు. పిఠాపురం అభివృద్ధి కోసం పాడా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించినా, దాని అమలు విషయంలో వేగం లేకపోతే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అవసరమైతే రాజకీయ-పరమైన అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా? అభివృద్ధి కోసం ప్రభుత్వం గట్టి అడుగులు వేయొద్దా? అని అధికార పార్టీ నేతలను, యంత్రాంగాన్ని నిలదీశారు.కాలనీల్లో నడుచుకుంటూ సమస్యలు తెలుసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా, పవన్ కల్యాణ్ పిఠాపురం కాలనీల్లో నడుచుకుంటూ వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ, మౌలిక వసతుల కొరతపై ప్రజలు చెప్పిన అంశాలను ఆయన నోట్ చేసుకున్నారు. అయితే, పిఠాపురం పారిశుధ్య వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని, అధికార యంత్రాంగం ప్రజల అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

విశాఖపట్నం: భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల
విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు.విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.

# ఎపి టెట్ ఫలితాలు విడుదల

అమరావతి: ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది డిసెంబర్ 10 నుంచి 21 వరకు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా.. 2,48,427 మంది హాజరైనట్లు ఏపీ టెట్ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి ముందుగా ప్రాథమిక కీ విడుదల చేశారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుదిఫలితాలు వెల్లడించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. టెట్‌లో 97,560 మంది (39.27 శాతం) ఉత్తీర్ణులు అయ్యారు. ఈ పరీక్షకు 31,886 మంది ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు హాజరుకాగా.. వారిలో 47.82 శాతం(15,239) మంది ఉపాధ్యాయులు ఉత్తీర్ణులయ్యారు. టెట్ పరీక్ష ఫలితాలను 9552300009 వాట్సప్ నెంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని టెట్ కన్వీనర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

హైదరాబాద్: సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు.

నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

# వివాదాలు కాదు..పరిష్కారాలు ముఖ్యం



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్,
మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

హైదరాబాద్:హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

ఖమ్మం: పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సంక్రాంతి ప్రయాణాలు

హైదరాబాద్:విద్యా సంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. సంక్రాంతి పండగకు 3 రోజుల ముందే పయనమవుతుండటంతో జాతీయ రహదారిపై వాహనాల సందడి నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా జాతీయ రహదారిపై పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని పదింటిని విజయవాడ మార్గంలోనే తెరిచారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అదనపు టోల్ సిబ్బందిని నియమించారు. శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండనుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిపోతున్నాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు, ఆఫీసులకు వీకెండ్ కావడంతో స్వగ్రామాలకు వెళ్లేందుకు హైదరాబాద్ నగర వాసులు పోటెత్తారు. పట్టణాల నుంచి సొంతూళ్లకు బయలుదేరిన ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కళకళలాడుతున్నాయి. మరోవైపు సొంత వాహనాల్లోనూ ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. దీంతో ప్రధాన రహదారులన్నీ వాహనాలమయంగా మారిపోయాయి. ÷ఎఖ్యంగా హైదరాబాద్ నుంచి తెలంగాణలోని వివిధ ప్లలెలు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వెళ్లే వారితో రోడ్లన్నీ నిండిపోయాయి. హైదరాబాద్- విజయవాడ 65వ జాతీయ రహదారి అయితే మరింత రద్దీగా మారింది. పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల బారులు తీరాయి. దీంతో స్వగ్రామాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యగా మారిపోయింది. రద్దీ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణాలు చేయాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం



కోల్‌కతా: ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు



తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గతంలో తెలంగాణలో జరిగిన ఉద్యమం వల్లనే హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాలు త్యాగాల ఆధారంగా ఏర్పడిన యూనివర్సిటీని రియల్ ఎస్టేట్ కోసం వాడటం దారుణమని మండిపడ్డారు. గతంలో మేము నిజాం కాలేజీలో హాస్టల్ లేదు అంటే ప్రభుత్వ నిధులతో హాస్టల్ కట్టించామని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీకి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కావలసిన విస్తరణ సౌకర్యాలకు నిధులు కూడా కేటాయించి అండగా నిలబడతామని భరోసానిచ్చారు.

# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

కాకినాడ: కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నందికొట్కూరులో దాన కర్ణుడు జువ్వాజి సుంకన్న గౌడ్




138వ జయంతి వేడుక ఘనంగా

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 9 :**

నందికొట్కూరులో దాన కర్ణుడు జువ్వాజి సుంకన్న గౌడ్
ఆయన తన యావదాస్తిని పేద ప్రజలకువిరాళాలుగా ఇచ్చిన మహెూన్నత వ్యక్తి అతను. ఒకప్పుడు ప్రభుత్వ ఆఫీసుల కోసం విరాళాలు ఇచ్చిన నేత ఇప్పుడు ఆయన ప్రాణాలతో లేకపోయినప్పటికి తన చరిత్రను నిత్యం తలుచుకుంటూనే ఉంటారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మరియు పటేల్ సెంటర్లో ఆయన విగ్రహానికి నందికొట్కూరు జువాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు సభ్యులు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పూలమాల సమర్పించి 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే , మున్సిపల్ కమిషనర్ మరియు జువ్వాజి శ్రీకాంత్ గౌడ్ మరియు జువాజీ సుంకన సేవా సమితి సభ్యులు సభ్యులు మాట్లాడుతూ,నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం. ఇక్కడ జువ్వా జీ సుంకన్న గౌడ్ అంటే తెలియని వారుండరు.ఆస్తిని మొత్తం పేద ప్రజల బాగు కోసం ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చిన వ్యక్తిగా చెప్పుకుంటుంటారు. నందికొట్కూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ కాలేజీలు, ప్రభుత్వ స్కూల్స్ స్థలాలు ఇచ్చిన మహెూన్నత వ్యక్తి జువాజీ సుంకన్న గౌడ్ అని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు వారు చేసినటువంటి సహాయం మరువలేనిది అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జువాజీ సుంకన్న గౌడ్ సేవా సమితి డిగ్రీ కాలేజీకి మరియు కాలేజీ రోడ్లో ఉన్న సర్కిల్ కు జువాజీ సుంకన్న సేవ్ సర్కిల్కు సుంకన్న గౌడ్ పేరు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జువాజీ సుంకన సేవా కమిటీ సభ్యులు, సాయిరాం కాలేజీ అధినేత, మున్సిపల్ కార్యాలయం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని కి ఘనంగా సన్మానం చేసిన గోనెగండ్ల సిఐ- ఎన్.చంద్రబాబు

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 9**

-: కర్నూలు పట్టణంలోని, తన కార్యాలయంలో ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని కి గోనెగండ్ల సీఐ-ఎన్.చంద్రబాబు, ఏఎస్ఐ- భాస్కర్, అడ్వకేట్ నవీన్, తదితరులు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, తీపి గుర్తులుగా స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాకు ఇంత అభిమానిస్తున్న పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ...!




**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లో పాల్గొన్న గిత్త**

**ప్రారంభోత్సవానికి హాజరైన భారీగా కార్యకర్తలు**

**ఎమ్మెల్యే కి స్వాగతం పలికిన మార్కెట్ యార్డ్ చైర్మన్**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ -:**

పాడి పరిశ్రమలు రైతుల సంక్షమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 10 బొల్లవరం గ్రామంలో నూతనంగా 2 లక్షలతో నిర్మించిన మూడు మినీ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద రెడ్డి, నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి , జనసేన పార్టీ నాయకులు నల్లమల రవికుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపీడి మాధవరం దాస్ తదితర చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి , టిడిపి కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు .అనంతరం గోమాతకు ఎమ్మెల్యే పశుగ్రాసం తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 లో భాగంగా రైతుల దృష్టిలో ఉంచుకొని గేదెలు బర్రెలు ,ఆవులు ,పెంచుకుంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వం మినీ గోకుల షెడ్డు మంజూరు చేసిందని ఆయన తెలిపారు . అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అనారోగ్యం బారిన పడిన బొగ్గుల రాధిక కి 41,084/- రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏది ఏమైనా మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవానికి భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ యూనిట్ ఇంచార్జ్ సుందర్ రెడ్డి, లక్ష్మనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ శేషన్న, రాఘవేంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, గిరిశ్వర్ రెడ్డి,తిప్పారెడ్డి, ఈశ్వరయ్య, శాలిమియ్య, రామచంద్రయ్య, బోరెల్లి రాముడు,పగడం నాగరాజు మండల నాయకులు ,కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

: విద్యార్థుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 9 :**




నందికొట్కూరు పట్టణంలోని స్కాలర్ స్కూల్లో స్కాలర్ స్కూల్ అధ్యక్షులు కాలూరు లక్ష్మ కరస్పాండెంట్ కాలూరు శివప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందమైన రంగువల్లులను తీర్చిదిద్దారు. గాలిపటాలను ఎగురవేస్తూ సందడిగా గడిపారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారనలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 9 :**



కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఎమ్మెల్యే గిత్త జయసూర్య కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు



పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయలు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి
నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ద ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా
పేర్కొనడంతో నిర్మాణ
బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ అండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన
ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన
కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన
ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

ఉత్తేజిత దినపత్రిక

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలి

## ఖచ్చితమైన ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజ కుమారి






**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**

జనవరి 9వ తేదీన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మహాక్షేత్రానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా, స్వామి-అమ్మవార్లను సౌకర్యవంతంగా దర్శించుకునేలా ఖచ్చితమైన ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం డీఎఫ్వోలు విగ్నేష్ అపోవా, నీరజ్, భవిత కుమారి, ట్రస్ట్ బోర్డు సభ్యులు భరద్వాజ శర్మ, అనిల్ కుమార్, గుండ్ల గంగమ్మ, కాశీనాథ్, రేఖ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది సుమారు 20 శాతం మేర అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, రవాణా, క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు శీఘ్రంగా సౌకర్యవంతమైన దర్శనం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులను సూచించారు. శ్రీశైల పరిసర ప్రాంతాలను 11 జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌కు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణతో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరంగా కొనసాగించేలా 24 గంటలు మూడు షిఫ్టులుగా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని డీపీఓను ఆదేశించారు. లక్షలాది మంది పాదయాత్ర భక్తులు సుమారు 46 కిలోమీటర్ల దూరం నడిచి వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు, డస్ట్‌బిన్లు, టాయిలెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 46 కిలోమీటర్ల పరిధిలోని కొలనులు, బావులు, అలాగే శ్రీశైల పరిధిలోని నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. పాదయాత్ర మార్గమంతటా త్రాగునీరు, చలువ పందిళ్లు, టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో భక్తులు ఆరోగ్య ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నందున స్ట్రెచర్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని డీఎంఅండ్ హెచ్ఓను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం 7 అంబులెన్సులను సిద్ధంగా ఉంచడంతో పాటు, 10 ప్రదేశాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు. భీముని కొలనులో భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో మూడు షిఫ్టులలో నిరంతర వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఇతర జిల్లాల నుంచి దాదాపు 1800 బస్సులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పటిష్టమైన ప్రణాళికతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, తిరిగి వెళ్లే మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద మహాశివరాత్రి పర్వదినాల్లో ఎలాంటి రుసుం వసూలు చేయకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు, లింగాల గట్టు ప్రాంతంలో ప్రత్యేక అప్రమత్తతతో పర్యవేక్షణ నిర్వహించనున్నారు. భక్తుల భద్రతకు అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఆత్మకూరు నుంచి శ్రీశైలం వరకు రహదారి మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలు సులభతరం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మలుపుల వద్ద అద్దాలు ఏర్పాటు చేయడంతో పాటు, సమాచార సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఘాట్ రోడ్లలో భద్రత దృష్ట్యా అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించి వాహనాల నిర్వహణ చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లను వినియోగించాలని మలేరియా అధికారులను ఆదేశించారు. హోటళ్లలో విక్రయించే ఆహార పదార్థాల్లో కల్తీ జరగకుండా నమూనాలు సేకరించి తనిఖీలు నిర్వహించడంతో పాటు ధరల సూచిక బోర్డులు ప్రదర్శించేలా సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు అదనపు జనరేటర్లు సమకూర్చాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో చోటుచేసుకున్న చిన్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ, సుమారు 3 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే సాక్ష గణపతి సమీపంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఫారెస్ట్, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రాఫిక్ అంతరాయాలను తొలగించేందుకు 7 ప్రదేశాల్లో హైడ్రాలిక్ క్రేన్లు, రికవరీ వ్యాన్లను అందుబాటులో ఉంచామన్నారు. వాహనాల రద్దీ నియంత్రణకు 27 ఎకరాల విస్తీర్ణంలో 5,450 వాహనాలు పార్కింగ్ చేయగల సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 36 లక్షల లడ్డు ప్రసాదాలను తయారు చేయడంతో పాటు, వాటి పంపిణీ కోసం 15 లడ్డు ప్రసాదాల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# నిత్య అన్నదాన పథకానికి విరాళ దాతలు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 9వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కొరకు నిర్వహించిన నిత్య అన్నదాన పథకానికి విరాళ దాతలుశ్రీ అంబటి రామ అహల్య , విశాఖపట్నం , దాతలు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు దర్శన అనంతరం దాతలకు తగు రశీదు, లడ్డు పులిహోర ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# శ్రీశైల దేవస్థానంలో నిత్య అన్నదాన పథకానికి విరాళ దాతలు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 9వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కొరకు నిర్వహించిన నిత్య అన్నదాన పథకానికి విరాళ దాతలు శ్రీలక్ష్మి తేజస్విని చిలకలూరిపేట దాతలు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు దర్శన అనంతరం దాతలకు తగు రశీదు, లడ్డు పులిహోర ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# నగర పంచాయతీ కమిషనర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచెర్ల పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీలో చాలా రోజులుగా ఉన్న వీధిలైట్ల సమస్యను పరిష్కరిద్దామని కాలనీకి వస్తే నగర పంచాయతీ కమిషనర్ సిబ్బంది గాని రాలేదని మున్సిపల్ చైర్మన్ చలంరెడ్డి ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు అంటే నగర పంచాయతీ కమిషనర్,హరి ప్రసాద్,కు సిబ్బందికి లెక్క లేదంటే ప్రజల సమస్యలను మీరు ఏ విధంగా పరిష్కరిస్తారని అన్నారు. కమిషనర్ సిబ్బందిపై అనంతపురం రీజనల్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి,అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మహేశ్వరి,ఇబ్రాహీం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకే ఉత్తమ ఫలితాలు సాధించాలి



**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకే కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి,విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బేతంచెర్ల లోని సరస్వతి శిశు మందిర్ తో పాటు ప్రభుత్వ పాఠశాలలో10 వతరగతి విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు స్టేషనరీ బాక్సులను ఎగ్జామ్ ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలోనగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, నాయకులు మూర్తు జావలి,బాబుల్ రెడ్డి,స్కూల్ కమిటీ సభ్యులు గుండ గోపాల్, మారుతి శర్మ, మద్దిలేటి,మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్యాం బాబు,తదితరులు పాల్గొన్నారు.

# 12న కాల్వబుగ్గలో యువ సమ్మేళనం కార్యక్రమం జయప్రదం చేయండి



**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వికాస భారతి ఆధ్వర్యంలోఈ నెల12న కాల్వబుగ్గ సురభి గోశాల యందు యువ సమ్మేళనం కార్యక్రమం జయప్రదం చేయలని సమన్వయ కర్త దుపాటి మురళీధర్ చౌదరి కోరారు. బేతంచెర్ల వికాస భారతి కార్యాలయం లోమాట్లాడుతూ18 నుండి40 ఏళ్ల లోపు యువతి యువకులు హాజరై ప్రధానవక్త సిద్ధార్థఅకాడమీ డైరెక్టర్ కూరా జయదేవ్ తోముఖాముఖి కార్యక్రమం ఉంటుందనిఅన్నారు. మారుతికృష్ణ,గుండగోపాల్,మోహన్ రెడ్డి,లక్ష్మ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయండి..!



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జనవరి 9 ?**

-: శ్రీ విశ్వవాసునామ సంవత్సరం శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే సంక్రాంత్రి తిరుణాల బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలని కార్యనిర్వహణాధికారి ,నందికొట్కూరు సమూహ దేవస్థానములు -2 కామేశ్వరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని నంద్యాల తెదేపా పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో 8 నుండి 17 వరకు జరిగే సంక్రాంతీ తిరణాల ఆహ్వాన పత్రికను పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు ఆహ్వాన పత్రికను దేవదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కామేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14వ తేదీ ఏకాదశి బుధవారం శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం,15న స్వామివారి రథోత్సవం,16న పారువేట ఉత్సవాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ రథోత్సవానికి ముఖ్య అతిథులుగా అమరావతి హైకోర్టు జడ్జి హరినాథ్ రెడ్డి ,నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ సభ్యురాలు గౌరు చరిత, నంద్యాల తెదేపా పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, గ్రామ సర్పంచ్ పిట్టల శేషమ్మ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమమును గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు దేవస్థానం అర్చకులు, సిబ్బంది మరియు గ్రామ పురోహితులు ,ప్రజల సహకారంతో సంక్రాంతి తిరుణాల జయప్రదం

చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాక పండుగ సందర్భంగా రథోత్సవం అనంతరం రేలా రేలారే రేలా, ఆర్కెస్ట్రా మరియు సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని సూచించారు.

# వివేకానంద జయంతి వేడుకలు - ఏబీవీపీ ఆధ్వర్యంలో యువగర్జన



**కౌతాళంఉత్తేజిత న్యూస్:-**

కౌతాళం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలికల హాస్టల్, జేకేఎల్ఎస్ మరియు జడ్పీకే ఉన్నత పాఠశాలల్లో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రాలయం బాగ్ కన్వీనర్ శివాజీ, మండల కన్వీనర్ ఎంకన్న మాట్లాడుతూ.. నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజకుమార్, వీరేష్, రంగస్వామి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# నోవి పాఠశాల యందు ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు

**హరిదాసు,రైతు వేషాధారణలో అలరించిన చిన్నారులు.**

**రైతులకు ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి.**

**భోగిమంటలతో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లో గల నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పాఠశాల యాజమాన్యం చిన్నారులతో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున నోవి పాఠశాల ప్రాంగణం నందు రంగురంగుల ముగ్గులతో,భోగిమంటల వెలుగులలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు హరిదాసు మరియు రైతు వేషధారణలో అలరించారు. భోగిమంట వెలుగులలో చిన్నారులు ముసి ముసి నవ్వులతో నృత్య ప్రదర్శన చేస్తూ చక్కగా అలరించారు. ఈ సందర్భంగా నోవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పయ్య,ఉపాధ్యాయులు మాట్లాడుతూ రైతులకు ఎంతో ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి అని, ఏడాది పొడవున సాగు చేసిన పంటల ధాన్యం ఇంటికి చేరుతుందని, తద్వారా రైతులు సంక్రాంతి పండుగను ప్రత్యేకంగా నిర్వహించుకుంటారని వారు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగను రైతుల పండుగగా పిలవబడతారని వారు విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా భోగి, సంక్రాంతి,కనుమ పండుగలతో పాటు హరిదాసు యొక్క ప్రత్యేకతను కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పిఈటి ఇమ్రాన్, చిన్నారులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తుగ్గలి లోని గల సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళల ద్వారా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా చిన్నారుల చేత ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.





# మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు..



ఈ సంవత్సరం డిసెంబర్ 8న కేరళలో కొత్త కరోనా వేరియెంట్ 1 ని కనుగొన్నారు. కేరళలో ఇప్పటికే ఒకరు ప్రాణాలు విడిచారు. ఈ వేరియెంట్ త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఇంతకు ముందు ఈ వ్యాధి అమెరికా, చైనాలో కనుక్కున్నారు. మూడో కేసు ఇండియాలో వచ్చింది. ముందు వచ్చిన ఒమిక్రాన్ స్ట్రెయిన్ కంటే కొత్త స్ట్రెయిన్ చాలా భిన్నంగా లేదని ఆరోగ్య శాఖ చెబుతోంది. అయితే, వీటి నివారణకు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి ఉంటే వెంటనే డాక్టర్స్‌ని సంప్రదించాలి.

ప్రస్తుతం కేరళ నుండి వచ్చిన కోవిడ్ %జీచీ%.1 సెప్టెంబర్‌లో అమెరికాలో మొదటిసారి కనుగొనబడింది. డిసెంబర్ 15 వరకూ చైనాలో ఏడు కేసులు నమోదయ్యాయి. యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియాలో.. కేరళలో కనుక్కున్న కొత్త వేరియెంట్ 79 ఏళ్ళ మహిళని బలి తీసుకుంది. గురుగ్రామ్‌లోని బిర్లా హాస్పిటల్ డాక్టర్ గతంలో వ్యాక్సిన్స్ ఈ సమస్య నుంచి కాస్తా ఉపశమనాన్ని ఇస్తాయని చెబుతున్నారు.


లక్షణాలు.. అమెరికాలో కనుక్కున్న ఈ వ్యాధి 15 నుండి 29 శాతం కేసులకి కారణమైంది ఇది వేగంగా వ్యాపిస్తోంది. ప్రస్తుతం అక్కడ ఆస్పత్రుల్లో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉంది. అయితే, నమోదైన కేసుల్లో చాలా మందికి జ్వరం, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పి, జీర్ణ సమస్యలు ఉన్నాయి.

వ్యాధి లక్షణాలు.. ఇప్పుడు ఇది మన ఇండియాలోని కేరళలోనూ పాకింది. కొంతమంది ప్రజలకి చాలా లక్షణాలు ఉంటున్నాయి. సాధారణంగా నాలుగైదు రోజుల్లో లక్షణాలు తగ్గుతాయి.

ఇతర జాతులతో పోలిస్తే ఇది అంత తీవ్రమైంది కాదు.. మనం ముందు నుంచే సబ్బులతో చేతులు కడగడం, మాస్కులు వాడడం, సామాజిక దూరం పాటించడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. కొంతమంది ఆరోగ్య నిపుణులు చెప్పినట్లుగా కోవిడ్ వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ కూడా తీసుకోవాలి.

ముందు జాగ్రత్తలు.. చేతులతో కళ్ళు, ముక్కు, నోటిని ఎప్పుడు తాకడం మానండి. బయటికి వెళ్ళినప్పుడు వచ్చినప్పుడు మాస్క్ వాడండి. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మాస్క్ వాడాలి. కరోనా ప్రధాన వ్యాధి లక్షణం జ్వరం, దగ్గు. కాబట్టి, మీ చుట్టుపక్కల ఎవరైనా దగ్గడం, తుమ్ముతుంటే వారికి వీలైనంత వరకూ దూరంగా ఉండాలి. జలుబు, దగ్గుతో బాధపడే వారిని కలిసినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# క్యాన్సర్ రాకుండా చేసే ఆహారాలు











క్యాన్సర్.. ఈ పేరు వింటేనే గుండెల్లో ఏదో తెలియని భయంగా ఉంటుంది. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధో అందరికీ తెలిసిందే. క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా మిలియన్ల మంది మరణిస్తున్నారు. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మరణాల్లో క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ రోజుల్లో ఎవరకైనా, ఏ వయసు వారికైనా క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లను మనం నిరోధించలేం. అయితే, జీవనశైలి కారణంగా వచ్చే క్యాన్సర్ల ముప్పును కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. మన డైట్‌లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం మన ఆరోగ్యాన్ని రక్షంచడంతో పాటు.. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి.. మన డైట్‌లో ఎలాంటి ఆహారం చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆకుకూరలు.. పాలకూర, కాలే, స్విస్ చార్డ్ వంటి ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు.. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. వాటి పోషకాలను నిలుపుకోవడానికి వాటిని పచ్చిగా సలాడ్‌ల రూపంలో, ఉడికించి తీసుకోండి. (%అఝుస్త్రవ ంశీబతీఔవ - జూఅఇఝుఝుఎ)

బెర్రీస్.. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. బెర్రీస్ సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. రోజూ మీ ఆహారంలో బెర్రీస్ కచ్చితంగా తీసుకోవడానికి ట్రై చేయండి.

టొమాటో.. టొమాటోలు లైకోపీన్‌తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడుతుంది, ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. ఇవి ప్రోస్టేట్, , ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తాయి. టొమాటోలను వండడం, ప్రాసెస్ చేయడం వల్ల లైకోపీన్ యొక్క జీవ లభ్యత పెరుగుతుంది, కాబట్టి టొమాటో సాస్, గ్రేవీ రూపంలో తీసుకోండి.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కూరగాయలలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్, స్ప్రౌట్స్, క్యాబేజీ మీ డైట్‌లో చేర్చుకోండి. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడతాయి. క్యాన్సర్ కణాలతో పోరాడటానికి, వాపును తగ్గించడానికి తోడ్పడతాయి. క్రూసిఫరస్ కూరగాయలలో పోషకాలను కాపాడుకోవడానికి.. వాటిని పచ్చిగా, ఉడికించి తీసుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవడానికి గ్రీన్ టీ రోజూ తీసుకోండి.

తృణధాన్యాలు.. బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, హోల్ వీట్ వంటి తృణధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. మీ డైట్‌లో శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా తృణధాన్యాలను ఎంచుకోవడం మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి కడుపు, కొలొరెక్టల్ ప్రోస్టేట్ క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఈ సమ్మేళనాలకు క్యాన్సర్ కణాలను మందగించే, నాశనం చేసే సామర్థ్యం ఉంది.

పసుపు.. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి.ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి, రొమ్ము, పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. పసుపును కూరలు, స్మూతీస్, మసాలాగా ఉపయోగించండి.

సిట్రస్ పండ్లు.. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బత్తాయి, కమల వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సిట్రస్ పండ్లను మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు.

# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!









ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..




షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..







చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిందంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.

కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.

పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.

నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.

వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్ముని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.

మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం




హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్ట్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్టవచ్చే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ

**మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు**

**ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్**

**ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ**

**సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత**

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !



ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలంలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ దూకుడు

### మాజీ ఎమ్మెల్యే జైపల్ యాదవ్ విచారణ

హైదరాబాద్:తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో
నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం.అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

### మరోమారు రేంవత్‌పై కెటిఆర్ ధ్వజం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసింద్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సెమ్గి÷నైల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం

### పెద్ద ఎత్తున నిల్వలు స్వాధీనం

హైదరాబాద్: మనుషులకు, పక్షులకు, పర్యావరణానికి హాని కలిగిస్తున్న చైనా మాంజా పై హైదరాబాద్ పోలీసులు కొరడా జులిపిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్న రూ.1.24 కోట్ల విలువైన నిషేధిత చైనా మాంజాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునే సమయంలో కొందరు చర్యల వల్ల ప్రాణాలు హరిస్తున్నాయని అన్నారు. చైనా మాంజాపై నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారని, నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీసులు చేపట్టిన తనిఖీల వల్ల వ్యాపారులు ఆన్‌లైన్ బాట పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఎ÷-లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు. ఎవరైనా మాంజా విక్రయిస్తే 'డయల్ 100' లేదా వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నగరవ్యాప్తంగా అన్ని జోన్లలో నిర్వహించిన దాడులలో ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు కాగా, 143 మంది నిందితులను అరెస్టు చేశామని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ సీపీ ఎం. శ్రీనివాసులు, డీసీపీలు కారె కిరణ్ ప్రభాకర్, జి. చంద్రమోహన్, , గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

హైదరాబాద్: ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మ్లలెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. ÷ూష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు

అమరావతి: జగన్ చేపట్టింది రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కాదు.. తెఫ్ట్ ఇరిగేషన్ అని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. జగన్ మీడియా సమావేశంలో చేసిన విమర్వలను ఆయన తిప్పికొట్టారు. రాయలసీమ ప్రయోజనాలు తమకు బాగా తెలుసని అన్నారు. జగన్ మాటలు వింటే.. వేదాలు వల్లించే దెయ్యాలు ఉంటే... అవి కూడా సిగ్గుపడతాయన్నారు. పులివెందుల ఎమ్మెల్యేకు అధికారంలో ఉండగా గుర్తుకు రాని రాయలసీమ.. ఇవాళే గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ద్వారా జగన్ చేస్తానని చెప్పింది.. ముచ్చుమర్రి ద్వారా చంద్రబాబు చేసి చూపించారని వెల్లడించారు. తన బాధను ప్రజల బాధగా ఎవ్వరూ చెప్పలేనన్ని అసత్యాలు జగన్ చెప్పారని దుయ్యబట్టారు. వైనాట్ 175 భ్రమలో నుంచి జగన్ ఇంకా బయటకు రాకుండా ఆయన చుట్టూ ఉన్నవారు చూస్తున్నట్లుందని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్‌లో ఇవాళ బయటకు వచ్చి తన బాధ, ప్రజల మీద ఉన్న కోపం, ఆక్రోశం వెళ్లగక్కారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు డీపీఆర్ తయారు చేసేందుకు మాత్రమే పనులు చేస్తున్నట్లు ఎన్జీటీకి సీఎస్‌తో జగన్ అఫిడవిట్ దాఖలు చేయించారన్నారు. డీపీఆర్ తయారీ పేరిట రూ.900కోట్లు మళ్లించారని ఆరోపించారు. డీపీఆర్ స్కీమ్ అని ఒకసారి, చెన్నైకి తాగునీరు ఇచ్చే పథకం అని మరోసారి పొంతన లేని స్టేట్‌మెంట్లు ఇచ్చింది జగనే అని విమర్శించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులు నిలుపుదల చేస్తూ గత ప్రభుత్వంలో ఉత్తర్వులు జారీ చేయలేదా అని నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై కేసులు వేసింది జగన్ మిత్రులైన బీఆర్ఎస్ నేతలే అని తెలిపారు.

## గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

### మా వద్ద చాలా అప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా

వాషింగ్టన్:గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు . గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్‌లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. గ్రీన్‌లాండ్ కావాలంటూ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. దీనిపై 20 రోజుల్లో మాట్లాడతానంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వంలో గతంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో ' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని ప్రకటించాయి.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

### ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ బిల్లును సిద్ధం చేసిన అమెరికా

వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం
సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది.

బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

## మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

ఇస్లామాబాద్:ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు.
గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది.

# లోన్ వడ్డీ రేట్లు పెంపు..

కొత్త ఏడాదిలో మీరు హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటివి తీసుకోవాలని భావిస్తున్నారా? మీకో అలర్ట్. ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా మరో రెండు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. ఆయా బ్యాంకుల్లో కొత్త వడ్డీ రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రుణాలు తీసుకునే వారికి పలు బ్యాంకులు ఝలక్ ఇచ్చాయి. ఎంపిక చేసిన టెన్యూర్లపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్లు పెంచాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. అందులో ఐసీఐసీఐ బ్యాంక్ 10 బేసిస్ పేయింట్ల మేర ఎంసీఎల్ఆర్ రేటు పెంచింది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ 5 బేసిస్ పాయింట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. ఈ క్రమంలో జనవరి 1, 2024 తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంకుల్లో లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లెండింగ్ రేట్లు..

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్ సైట్ ప్రకారం.. ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. కొత్త రేట్ల ప్రకారం ఓవర్ నైట్ రేటు 8.6 శాతం, నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.6 శాతానికి పెంచింది. అలాగే మూడే నెలలో ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెంచింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 9.10 శాతానికి పెంచింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్.. బంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది.



దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతానికి పెంచింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.30 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.60 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.70 శాతానికి పెంచింది.

యెస్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో ఎంసీఎల్ఆర్ కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 9.2 శాతంగా ఉంది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 9.45 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10.25 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 10.50 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ ప్రకారం.. జనవరి 1, 2024 నుంచి ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ తెలిపింది. దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతానికి చేరింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం, మూడు ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.80 శాతంగా ఉంది.

# డీమ్యాట్ అకౌంట్ ఉందా?



ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు తప్పనిసరిగా డీమ్యాట్ అకౌంట్ ఉండాలి. అయితే, డీమ్యాట్ ఖాతా కలిగిన వారు ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. అలా జరిగినట్లయితే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. దీంతో షేర్లు కొనడం, అమ్మడం చేయలేరు.

అప్పుడు ఏం చేయాలంటే?


డీమ్యాట్ అకౌంట్ లేదా ట్రేడింగ్ అకౌంట్ అనేవి స్టాక్ మార్కెట్లు, మల్టీ కమెడిటీ ఎక్స్ఛేంజీల్లో షేర్లు, సెక్యూరిటీలు కొనడం, అమ్మడం చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. డీమ్యాట్ అకౌంట్ ద్వారానే ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ చేసేందుకు వీలవుతుంది. అయితే, మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ గా మారిపోయే ప్రమాదం ఉంది. వరుసగా 12 నెలల పాటు మీ డీమ్యాట్ ఖాతా ద్వారా ఎలాంటి ట్రేడింగ్ జరగకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. ఆ వివరాలు తెలుసుకుందాం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 2023, జూన్ 30న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం.. ట్రేడింగ్ అకౌండ్ వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఇనాక్టివ్ గా ఉంటే దానిని స్టాక్ బ్రోకర్లు డార్మాంట్ అకౌంట్ గా పరిగణిస్తారు. ఆ తర్వాత షేర్లు కొనడం, అమ్మడం వంటివి చేయలేరు. తిరిగి తమ ఖాతాను రీయాక్టివేట్ చేసుకునే వారుకు అకౌంట్ ఫ్రీజ్ లోనే ఉంటుంది. ఎన్ఎస్ఈ జారీ చేసిన ఈ సర్క్యులర్ ఇతర స్టాక్ ఎక్స్ఛేంజీలకు సైతం వర్తిస్తుంది. ట్రేడింగ్ అంటే స్టాక్ ఎక్స్ఛేంజీల నుంచి సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, అమ్మడం ఉంటుంది. అందులో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్, షేర్లు, బాండ్లు, కమోడిటీల వంటివి ఉంటాయి.

మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకపోవడం వల్ల మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ అకౌంట్ గా మారిపోయినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి మీ ఖాతాను రియాక్టివేట్ చేసుకోవచ్చు. అయితే, ఇది ఎన్ని రోజుల పాటు ఇనాక్టివ్ స్టేజ్ లో ఉందో దానిపై ఆధారపడి ఉంటుందని స్టాక్ బ్రోకర్స్ చెబుతున్నారు. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఇందులో రెండు రకాలుగా ఉన్నాయి. మొదటిది.. మీ డీమ్యాట్ ఖాతా 12 నెలల నుంచి 24 నెలల వలకు డార్మాంట్ అకౌంట్ గా మారడం. రెండోది 24 నెలలకుపైగా మీ ఖాతా నిద్రాణం లో ఉండిపోవడం. మొదటి కేసులో.. 12 నెలల నుంచి 24 నెలల మధ్య ఉన్నట్లయితే దానిని ఈజీగానే ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇందులో వన్ టైమ్ పాస్ట్ వర్డ్ ప్రాసెస్ సైతం అందుబాటులో ఉంటుంది. ఇది పూర్తిగా స్టాక్ బ్రోకర్, ఇన్వెస్టర్ మధ్య జరుగుతుంది. 24 నెలల తర్వాత రియాక్టివేట్ కోసం రిక్వెస్ట్ చేస్తే మాత్రం రీ-కేవైస్ చేయాల్సి ఉంటుంది. అలాగే వ్యక్తిగతంగా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా పూర్తి చేయవచ్చు.

# క్రెడిట్ స్కోర్ చెక్ చేస్కుంటున్నారా?

లోన్ తీసుకునే వారికి, క్రెడిట్ కార్డులు పొందాలనుకున్నా.. తక్కువ వడ్డీకి రుణం కావాలన్నా.. క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది 750 కంటే ఎక్కువ ఉంటే.. మెరుగైన క్రెడిట్ హిస్టరీ ఉన్నట్లు భావిస్తారు. అయితే దీనిని ఎలా చెక్ చేసుకోవాలో చాలా మందికి తెలియదు.




ఇప్పుడు ఫోన్‌పే యూపీఐ యాప్‌లోనే క్రెడిట్ స్కోరు చెక్ చేసుకునే వీలుంది. ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఫీచర్లు తీసుకొస్తోంది. తాజాగా క్రెడిట్ అనే ఒక కొత్త ఫీచర్ లాంచ్ చేసింది. దీంట్లో సిబిల్ స్కోరుతో పాటు క్రెడిట్ స్కోరు బిల్లు.. రుణ చెల్లింపుల సమాచారాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చు. ఇంకా క్రెడిట్ కార్డుల నిర్వహణ, బిల్ పేమెంట్స్, రుణ వాయిదాల చెల్లింపుల వివరాల్ని కూడా ఈ ఫీచర్‌తో సమర్థంగా మేనేజ్ చేసుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. ఇప్పుడు ఈ యాప్‌లో ఉచితంగానే సిబిల్ స్కోరు చెక్ ఎలా చేసుకోవాలనే దాని గురించి తెలుసుకుందాం. ఫోన్‌పే యాప్ ఓపెన్ చేయగానే.. హోం పేజీలోనే క్రెడిట్ అనే ట్యాబ్ కనిపిస్తుంది. ఒకవేళ అది కనిపించకుంటే యాప్ అప్డేట్ చేసుకోవాలి. క్రెడిట్‌పై క్లిక్ చేస్తే.. క్రెడిట్ స్కోరు ఫర్ ఫ్రీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాని కింద చెక్ నౌ అనే బటన్‌పై క్లిక్ చేయాలి. క్రెడిట్ స్కోరు మీకు అక్కడ కనిపిస్తుంది. ఈ స్కోరును ఎక్స్‌పీరియెన్ క్రెడిట్ బ్యూరో అందిస్తుంది. ఈ స్కోరుతో పాటు సకాలంలో పేమెంట్స్, క్రెడిట్ వినియోగ పరిమితి, క్రెడిట్ ఏజ్, క్రెడిట్ మిక్స్, లోన్ ఎంక్వైరీలు వంటి ఇతర సమాచారం కూడా చూసుకోవచ్చు.

ఈ ఫీచర్లో మేనేజ్ క్రెడిట్స్, లోన్ ప్రొఫైల్, పేమెంట్ డ్యూస్ వంటి 3 ఆప్షన్లు కనిపిస్తాయి. వీటితో క్రెడిట్ కార్డుల మేనేజ్‌మెంట్, రుణ చెల్లింపులు వంటి సమాచారం సమర్థంగా నిర్వహించుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. సంబంధిత సమాచారాన్ని ఎంటర్ చేసి ఎప్పటికప్పుడు బిల్, ఈఎంఐ పేమెంట్ స్థితి సమీక్షించుకోవచ్చు కూడా. అయితే ఫోన్‌పేలో లాగిన అయ్యాక.. ఫోన్ నంబర్.. పాన్ కార్డుతో లింక్ అయిన నంబర్ ఒకటే అయి ఉండాలి. ఇక సిబిల్ స్కోరు లోన్ రావడంలో.. క్రెడిట్ కార్డుల్ని పొందడంలో కీలకంగా వ్యవహరిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. 750 ఆపైన క్రెడిట్ స్కోరు ఉంటే.. మెరుగైనదిగా భావిస్తుంటారు. అంతకంటే తక్కువ ఉంటే యావరేజ్, బిలో యావరేజ్ కేటగిరీల కింద ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే ఈజీగా లోన్లు రావడమే కాకుండా.. ఎక్కువ లిమిట్‌తో క్రెడిట్ కార్డులు పొందొచ్చు. ఇంకా.. లోన్ వడ్డీ రేట్లలో రాయితీ కూడా ఉండొచ్చు. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందే వీలుంటుంది.

# ఆ స్కీమ్‌తో అధిక లాభం!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ న్యూఇయర్ గిఫ్ట్ అందించింది. తమ కస్టమర్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ స్పెషల్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే మరో స్కీమ్ లో వడ్డీ రేటు కోత పెట్టింది. తాజా వడ్డీ రేట్ల సవరణ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ కస్టమర్లకు నూతన సంవత్సర గిఫ్ట్ అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. తాజాగా పలు టెన్యూర్లపై వడ్డీ రేట్లను ఏకంగా 45 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే సమయంలో మరికొన్నింటిపై తగ్గించింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది.

వడ్డీ రేట్లు పెరిగిన టెన్యూర్లు ఇవే.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాజాగా వివిధ టెన్యూర్లపై వడ్డీ రేట్లు పెంచింది. అందులో 180 రోజుల నుంచి 270 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు 5.5 శాతంగా ఉండగా దానిని 6 శాతానికి పెంచింది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు




పెంచింది. దీంతో ప్రస్తుతం 5.80 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25కి చేరింది. అలాగే 400 రోజుల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 45 బేసిస్ పాయింట్లు పెంచి 6.80 శాతం నుంచి 7.25 శాతానికి చేర్చింది. అయితే, ఇదే సమయంలో 444 రోజుల స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లను తగ్గించింది. 45 బేసిస్ పాయింట్లు కోత పెట్టి ప్రస్తుతం 7.25 శాతం ఉన్న వడ్డీ రేటును 6.80 శాతానికి తగ్గించింది.

# సైన్యంలో చేరిన దొంగ.. సైలెంట్‌గా చోరీలు.. ప్రధానితో ఫోటో!



ఇజ్రాయెల్‌పై గాజా స్ట్రిప్ నుంచి ఆకస్మిక దాడి చేసిన హమాస్ మిలిటెంట్లను నామరూపాలు లేకుండా చేయాలని ఇజ్రాయెల్ సైన్యం కంకణం కట్టుకుని యుద్ధంలోకి దిగింది. అయితే ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అనుకోని షాక్ ఎదురైంది. ఎందుకంటే తన సైన్యంలోనే ఓ దొంగ చొరబడ్డాడు. ఆర్మీలో పని చేస్తూనే ఆయుధాలు, మందు గుండు.. సైలెంట్‌గా ఎత్తుకెళ్లాడు. చివరికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం 3 నెలలుగా కొనసాగుతూనే ఉంది. గాజా స్ట్రిప్‌ను అష్ట దిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్.. హమాస్ ఉగ్రవాదులను వెంటాడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ చేస్తున్న చిన్న చిన్న పొరపాట్ల వల్ల.. హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ సహా ఇతర దేశాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు.. హమాస్ ఉగ్రవాదులు కూడా ఇజ్రాయెల్ సైన్యానికి అప్పుడప్పుడు ఝలక్ ఇస్తున్నారు. అయితే తాజాగా బయటికి వచ్చిన ఓ విషయం ఇజ్రాయెల్ సైన్యానికి పెద్ద షాక్‌ను ఇచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోకి చొరబడిన ఓ దొంగ ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని ఎత్తుకెళ్లాడు. 35 ఏళ్ల రాయ్ యాఫ్రాఖ్ అనే వ్యక్తి ఇజ్రాయెల్ సైన్యం నుంచి ఆయుధాలు ఎత్తుకెళ్తూ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు అడ్డంగా బుక్ అయ్యాడు. అతని గురించి ఆరా తీసిన ఇజ్రాయెల్ ఆర్మీ.. ఎట్టకేలకు పట్టుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌లోనే పనిచేస్తున్నట్లు ఫేక్ ఐడీ కార్డ్ సృష్టించుకున్న రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలో పనిచేస్తూనే తన పని కానిచ్చాడు. ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన తుపాకులు, మందుగుండు సామగ్రిని దొంగిలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించాలని పకడ్బందీ ప్లాన్ వేశాడు. ఈ క్రమంలోనే అక్టోబరు 7 వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడితో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ -ఐడీఎఫ్ ఆయుధాగారం అయిన బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి వెళ్లేందుకు ప్రణాళికలు వేసుకున్నాడు. ముందుగా సైన్యాధికారి దుస్తులు ధరించిన రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలోకి చొరబడ్డాడు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణమంత్రి యోవ్ గలాంట్ హెలికాప్టర్‌లో సైన్యాన్ని కలిసేందుకు వెళ్లగా.. అదే అదనుగా భావించిన రాయ్ యాఫ్రాఖ్.. వారి దగ్గరకు వెళ్లి ఫొటోలు కూడా తీసుకున్నాడు. అతని ప్లాన్‌కు ఆ ఫొటోలు మరింత సపోర్ట్‌గా నిలిచాయి. సైన్యంలో ఉన్నతాధికారి హోదాతో ఒక ఫేక్ ఐడీ కార్డును తయారు చేసుకున్నాడు. ఇక ఇజ్రాయెల్ సైన్యంలో కీలకంగా వ్యవహరించాడు.

ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడుల తర్వాత.. గాజాలో చేపట్టిన ఆపరేషన్‌లలోనూ పాల్గొన్నాడు. ఈ ఆపరేషన్లలో కొన్ని టీమ్‌లను ముందుండి నడిపించాడు కూడా. ఇక గాజాలో సొరంగాల్లో ఇజ్రాయెల్ సైన్యంతో కలిసి పాల్గొన్నాడు. గాయాలైన ఇజ్రాయెల్ సైనికులకు ప్రథమ చికిత్సలు కూడా చేశాడు. యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, షిన్‌బెట్ సీక్రెట్ ఏజెంట్‌గా తనను తాను ఇజ్రాయెల్ సైనికులకు పరిచయం చేసుకున్నాడు. సమయం దొరికినపుడల్లా అసాల్ట్ రైఫిళ్లు, పిస్టళ్లు, తూటాలు, మందు గుండు సామగ్రి.. స్మోక్ గ్రనేడ్లను ఎత్తుకెళ్లేవాడు. ఎవరికీ అనుమానం రాకుండా చోరీలు చేసేవాడు. వీటితోపాటు హమాస్ ఉగ్రవాదులను చంపిన తర్వాత వారి వద్ద ఉండే తుపాకులు, తూటాలను ఎత్తుకొచ్చేవాడు. అయితే ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి మాయమవడాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పసిగట్టింది. దీంతో గత నెల 17 వ తేదీన సైనికులు, ఆయుధాలపై ఐడీఎఫ్ నిఘా పెట్టింది. ఈ క్రమంలోనే ఆదివారం రాయ్ యాఫ్రాఖ్ ఐడీఎఫ్‌కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్, ఛానల్-12 ధృవీకరించాయి. అనంతరం రాయ్ యాఫ్రాఖ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపింది. ఆతని ఇంట్లో భారీగా తుపాకులు, ఐఈడీలు, గ్రనేడ్లను స్వాధీనం చేసుకున్నట్లు టెల్ అవీవ్ పోలీసులు తెలిపారు. రాయ్ యాఫ్రాఖ్‌పై మోసం, దొంగతనం సహా 5 అభియోగాలు మోపినట్లు వెల్లడించారు. ఈ అభియోగాలతో రాయ్ యాఫ్రాఖ్‌కు గరిష్ఠంగా 36 ఏళ్ల జైలు శిక్షపడే అవకాశముందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని.. స్వచ్ఛందంగా ఇజ్రాయెల్ సైన్యంలో పని చేసేందుకే వచ్చినట్లు చెప్పుకొచ్చాడు.

# సునామీ భయాలు

సోమవారం సంభవించిన భారీ భూకంపం జపాన్‌ను చిన్నాభిన్నం చేసింది. ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటుండటంతో జపాన్ వాసులు నిద్రలేని రాత్రిని గడిపారు. సోమవారం నుంచి 155 సార్లు భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ భారీ భూకంపం ధాటికి ఆస్తి, ప్రాణ నష్టం భారీగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు.. సునామీ రావచ్చనే హెచ్చరికలు మరింత భయాన్ని కలిగిస్తున్నాయి. కొత్త సంవత్సరం వేళ ప్రపంచం అంతా ఆనందంలో మునిగిపోతుంటే జపాన్ మాత్రం వరుస భూకంపాలతో వణికిపోయింది. సోమవారం భారీ భూకంపం ధాటికి కకావికలమైన జపాన్‌లో ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

ఇప్పటివరకు 155 సార్లు జపాన్‌లో భూమి కంపించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇక భూకంపం ధాటికి వేల ఇళ్లు, భవనాలు నేలకూలాయి. మరికొన్ని పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. మృతుల సంఖ్య కూడా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఇప్పటివరకు జపాన్ భూకంపాల్లో చనిపోయిన వారి సంఖ్య 20 దాటినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అయితే ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇక భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న సముద్ర తీర ప్రాంతం అయిన ఇషికావాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే జపాన్ వాతావరణ సంస్థ సోమవారం జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తగ్గించడం కాస్త ఊరట కల్పిస్తోంది. కానీ మరోసారి భూ ప్రకంపనలు, సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.


ఇషికావా ప్రిఫెక్చర్‌లోని పలు నగరాల్లో సునామీ అలలను స్థానిక అధికారులు గుర్తించారు. వాజిమా ప్రాంతంలో 1.2 మీటర్లు, కనజావా ప్రాంతంలో 90 సెంటీమీటర్ల ఎత్తులో అలలు ఎగిసిపడ్డట్లు తెలిపారు. ఇషికావాలో 50 కి పైగా ఇళ్లు కుప్పకూలినట్లు సమాచారం వచ్చినట్లు స్థానిక ఫైర్ కేంద్రం వెల్లడించింది. మరోవైపు వాజిమా నగర కేంద్రంలో ఉన్న ఓ భవనంలో మంటలు చెలరేగి మరో 50 స్టోర్లు, ఇళ్లకు కూడా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. తీర ప్రాంతమైన ఇషికావా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవార సాయంత్రం 4 గంటలకు 7.6 తీవ్రతతో భూకంపాలు వరుసగా వచ్చాయని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. దీంతో జపాన్ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్లపై పగుళ్లు ఏర్పడ్డాయి. నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతినడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. బుల్లెట్ రైలు సేవలు నిలిచిపోగా.. మొబైల్ నెటవర్క్‌లు కూడా ఆగిపోయినట్లు పేర్కొన్నారు.

మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో పేలుడు సంభవించిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే కరెంట్ ఆగిపోయిందని.. కానీ బ్యాకప్ సిస్టమ్‌లను ఉపయోగించుకొని 2 అణు రియాక్టర్లు పని చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు.. జపాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం దక్షిణ కొరియాను కూడా తాకిందని ఆ దేశ అధికారులు వెల్లడించారు. దక్షిణ కొరియా తీర ప్రాంతాల్లో పలు చోట్ల సునామీ అలలను గుర్తించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోసారి భారీ ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశాయి. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించాయి. జపాన్‌లో సోమవారం సంభవించిన భూకంపాల్లో భారీగా నష్టం సంభవించినట్లు ఆ దేశ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. భవనాలు కూలిపోయాయని.. అగ్ని ప్రమాదాలు సంభవించినట్లు పేర్కొన్నారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు



కొనసాగుతున్నాయని.. వాటిని స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కుప్పకూలిన భవనాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# జైలులో షాక్..



పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాక్ ప్రధానిగా పని చేసిన ఇమ్రాన్ ఖాన్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి మరోసారి ప్రధాని పదవిని చేపట్టాలని భావించినా.. ఆ ఆశలు అడియాశలు అయ్యే అవకాశాలు కల్పిస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జరగనున్న పాక్ జాతీయ ఎన్నికలకు సంబంధించి ఇమ్రాన్ ఖాన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరిం చింది. ఆయన రెండు స్థానాల నుంచి పోటీ చేసేందుకు నామ పత్రాలు దాఖలు చేయగా.. ఆ రెండు పాకిస్థాన్‌లో రాజకీయ వేడి రాజుకుంటోంది. వచ్చే నెలలో జరగనున్న పాక్ ఎన్నికల్లో పోటీకి మాజీ ప్రధానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆయన లండన్ నుంచి పాక్‌కు తిరిగి వచ్చి ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొం టున్నారు.

దీంతోపాటు గతేడాది ప్రధాని పదవి నుంచి అనర్హుడిగా ప్రకటించబడిన ఇమ్రాన్ ఖాన్ కూడా పోటీ చేస్తానని చెప్పారు. ప్రస్తుతం తోషాఖానా కేసులో జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆయన వేసిన 2 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనేదానిపై సందిగ్ధం నెలకొంది. లాహోర్ (ఎన్ఏ- 122), మియావలీ (ఎన్ఏ- 89) స్థానాల నుంచి ఇమ్రాన్ ఖాన్ నామినేషన్ వేశారు. అయితే తోషాఖానా అవినీతి కేసులో దోషిగా తేలడంతో ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై పాకిస్థాన్ ట్రయల్ కోర్టు అనర్హత వేటు వేసింది. అయితే ఈ తీర్పును ఇమ్రాన్ ఖాన్ ఇస్లామాబాద్ హైకోర్టులో అప్పీల్ చేయగా.. దానిపై స్టే విధించింది. అయితే తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు పడిన మూడేళ్ల శిక్షను నిలిపేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పునిచ్చినా ఎన్నికల సంఘం నామినేషన్లు తిరస్కరించడం గమనార్హం. దీంతోపాటు నామినేషన్లలో ఆయనను ప్రతిపాదించిన వారు సంబంధిత నియోజకవర్గా లకు చెందినవారు కాదనే అభ్యంతరాలు, ఇతర అభియో గాలు ఉన్నాయి. అయితే ఆయన సంబంధిత అభ్యంతరా లతో ఏకీభవించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు.. ఆయన నామినేషన్లను తిరస్కరించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇక ఇమ్రాన్ ఖాన్‌తోపాటు పలు కీలక నేతల నామినేషన్లను కూడా ఎన్నికల సంఘం తిరస్కరిం చింది. మాజీ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషీ, మరో మాజీ మంత్రి హమ్మద్ అజర్ నామినేషన్లు కూడా తిరస్కరణకు గురయ్యాయి. అయితే తిరస్కరణకు గురైన నామినేషన్లకు సంబంధించి వారు జనవరి 3 వ తేదీ లోపు అప్పీల్ చేసే అవకాశాన్ని కల్పించారు. జనవరి 10 వ తేదీలోపు అప్పీలేట్ ట్రైబ్యునల్ దీనిపై నిర్ణయం తీసుకోనుంది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి 8 వ తేదీన పాకిస్థాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

# బొమ్మరిల్లు 2 తీయొచ్చు



టాలీవుడ్‌లో యంగ్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న ఆది సాయికుమార్ కెరీర్‌కు తాజాగా విడుదలైన 'శంబాల' కొత్త ఊపునిచ్చింది. ఈ రోజుల్లో చిన్న సినిమాతో ప్రేక్షకులను ఫిదా చేసి, బాక్సాఫీస్ వద్ద విజయం అందుకోవడం అంత తేలిక కాదని అందరూ ఒప్పుకునే నిజం. అలాంటి పరిస్థితుల్లో 'శంబాల' మంచి కంటెంట్, పాజిటివ్ మౌత్‌టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ పొందుతూ సక్సెస్ బాట పట్టింది. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈ సినిమా థియేటర్లలో నిలకడగా రన్ అవుతూ, ఆది సాయికుమార్ మార్క్‌ను మరోసారి చాటుకుంది.

ఈ సినిమా విజయం నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ 'శంబాల'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ రోజుల్లో ఒక సినిమాతో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టం. కానీ 'శంబాల' అది చేసి చూపించింది. ఈ చిత్ర ప్రోమో చూసినప్పుడే ఇది సక్సెస్ అవుతుందని అనిపించింది" అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. అలాగే ఇది ఆది సాయికుమార్ కెరీర్‌లో 25వ సినిమా కావడం మరింత ప్రత్యేకమని చెప్పారు.

దిల్ రాజు మరో ఆసక్తికర అంశాన్ని కూడా ప్రస్తావించారు. "ఒకప్పుడు 'బొమ్మరిల్లు' సినిమా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌ను తీసుకొచ్చింది. నిజంగా 'బొమ్మరిల్లు 2' తీయాలంటే మాత్రం ఆది సాయికుమార్, ఆయన తండ్రి సాయికుమార్ ఇద్దరితోనే తీయాలి. కొడుకు విజయం కోసం తండ్రి పడే తపన మాటల్లో చెప్పలేం" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ.. "ఎంతో పోటీ మధ్య విడుదలైన మా సినిమా ఇప్పటికీ విజయవంతంగా రన్ అవుతుండటం ఆనందంగా ఉంది. ప్రేక్షకులు మౌత్‌టాక్‌తో సినిమాను ముందుకు తీసుకెళ్తున్నారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇకపై మరింత మంచి సినిమాలు చేయాలనే ఉత్సాహం వచ్చింది" అని చెప్పారు. నటుడు సాయికుమార్ సైతం "మంచి కంటెంట్ ఎప్పుడూ గెలుస్తుందని 'శంబాల' మరోసారి నిరూపించింది. ఈ నెల 9న హిందీలో విడుదలవుతున్న ఈ సినిమా అక్కడ కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా"

# ఆయనకేమైంది!



మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ మూవీ 'మన శంకర వర ప్రసాద్ గారు' మరికొద్ది రోజుల్లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం పూర్తిస్థాయి ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. సంక్రాంతి బరిలో భారీ అంచనాలతో నిలుస్తున్న ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తన మ్యానియా ఏంటో నిరూపించేందుకు చిరంజీవి సిద్ధమయ్యారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు, ప్రమోషనల్ వీడియోలు సినిమాపై సాలిడ్ బజ్ క్రియేట్ చేశాయి. ముఖ్యంగా అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, మెగాస్టార్ టైమింగ్ కలయిక ఈ సినిమా హిట్ అవుతుందనే నమ్మకాన్ని అభిమానుల్లో బలంగా నాటింది. ఫెస్టివల్ సీజన్ కావడంతో కుటుంబ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై భారీ క్రేజ్ నెలకొంది. అయితే, సినిమా ప్రమోషన్లు జోరుగా సాగుతున్నప్పటికీ ఈ కార్యక్రమాల్లో ఎక్కడా మెగాస్టార్ చిరంజీవి కనిపించకపోవడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చిరంజీవి తన సినిమాల ప్రమోషన్లలో స్వయంగా పాల్గొని మీడియా ఇంటర్వ్యూలు,ప్రీ రిలీజ్ ఈవెంట్లలో సందడి చేస్తుంటారు. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉండటంతో "చిరు ఎందుకు ప్రమోషన్లకు దూరంగా ఉన్నారు?" అనే ప్రశ్నలు మొదలయ్యాయి. గత కొంతకాలంగా మోకాలి నొప్పులతో ఇబ్బంది పడుతున్న ఆయన, సినిమా షూటింగ్ పూర్తయ్యాక డాక్టర్ల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించుకున్నారని టాక్. డాక్టర్లు ఆయనకు పూర్తిస్థాయి విశ్రాంతి అవసరమని సూచించడంతో, ప్రస్తుతం చిరంజీవి ఎలాంటి ఫిజికల్ స్ట్రెస్ తీసుకోకుండా రెస్ట్‌లో ఉన్నారని సమాచారం. ఈ కారణంగానే సినిమా ప్రమోషన్ల బాధ్యతలన్నింటినీ దర్శకుడు అనిల్ రావిపూడి తానే భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. మీడియా ఇంటరాక్షన్లు, ప్రమోషనల్ ఈవెంట్లలో ఆయనే సినిమా తరఫున మాట్లాడుతూ హైప్ పెంచుతున్నారు. సమాచారం ప్రకారం చిరంజీవి కనీసం మరో నెల రోజుల పాటు విశ్రాంతి తీసుకునే అవకాశం ఉందని, దీంతో సినిమా రిలీజ్ సమయంలో కూడా ఆయన పబ్లిక్ అప్పియరెన్స్ ఉండకపోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో మెగాస్టార్ అభిమానుల్లో కాస్త ఆందోళన నెలకొన్నప్పటికీ, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, పూర్తిగా కోలుకున్న తర్వాత మళ్లీ సినిమాలపై ఫోకస్ పెడతారని సినీ వర్గాలు భరోసా.


# కారణం అదేనా!



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వయసు పెరుగుతున్న కొద్దీ ఎనర్జీ, కమిట్‌మెంట్, మాస్ క్రేజ్ విషయంలో మాత్రం యంగ్ హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారు. 'అఖండ'తో మొదలైన హిట్ పరంపర 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్జ వరకు కొనసాగుతూ బాలయ్య మార్కెట్‌ను మరింత బలపరిచింది. ఇటీవల 'అఖండ 2' ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ ఫలితం ఇవ్వకపోయినా, బాలయ్య క్రేజ్‌పై మాత్రం ఎలాంటి ప్రభావం పడలేదు. ఈ నేపథ్యంలోనే దర్శకుడు గోపీచంద్ మలినేనితో ఆయన చేయబోయే కొత్త సినిమా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' సూపర్ హిట్ కావడంతో, మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయమనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తోంది.

ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో, పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించాలని మొదట ప్లాన్ చేశారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్ అధికారికంగా ప్రారంభమైంది. బాలయ్య ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేయనున్నారని, అందులో ఒక పాత్ర మహారాజుగా ఉండబోతుందన్న ప్రచారం కూడా అప్పట్లో బాగా వినిపించింది. 'మహారాజు' అనే టైటిల్‌ను కూడా పరిశీలనలో ఉన్నట్టు సోషల్ మీడియాలో టాక్ నడిచింది. మొదటి షెడ్యూల్ నుంచే భారీ యాక్షన్ సన్నివేశాలు, రామ్‌ఉలక్ష్మణ్ కొరియోగ్రఫీతో పవర్‌ఫుల్ ఫైట్స్ ఉండబోతున్నాయన్న వార్తలు సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి.అయితే ఈ సినిమాలో బాలయ్య సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార నటించాల్సి ఉండగా, ఆమెను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పించే అవకాశాలున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందుకు కారణంగా ఆమె డిమాండ్ చేస్తున్న భారీ రెమ్యూనరేషన్‌నే చూపిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం నయనతార దాదాపు రూ.8 కోట్ల రెమ్యూనరేషన్ కోరిందట. ఇప్పటికే స్క్రిప్ట్ దశలోనే బడ్జెట్ భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, నిర్మాతలు ఖర్చులపై జాగ్రత్త పడాలని నిర్ణయించుకున్నారట. నయనతార స్థానంలో మరో హీరోయిన్‌ను తీసుకుంటే రూ.1-2 కోట్ల వరకు ఇస్తే సరిపోతుందని, దీంతో దాదాపు రూ.6 కోట్ల వరకు బడ్జెట్ సేవ్ అవుతుందని మేకర్స్ ఆలోచిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు అధికారిక క్లారిటీ మాత్రం రాలేదు.

# క్లారిటీ వచ్చేసిందిగా!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన'తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న గ్రామీణ నేపథ్య స్పోర్ట్స్ రివేంజ్ డ్రామా 'పెద్ది' టాలీవుడ్‌లో ప్రస్తుతం అత్యంత హైప్ ఉన్న ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ భాగస్వాములుగా ఉండటం సినిమాకు మరింత బలాన్ని చేకూర్చింది. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథనాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఏ.ఆర్. రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా 'పెద్ది' సినిమా టీమ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపింది. "'చికిరి చికిరి' పాట కేవలం ఆరంభం మాత్రమే రాబోయే పాటల్లో రెహమాన్ మ్యాజిక్ మరింత గట్టిగా వినిపించబోతోంది" అని పేర్కొన్నారు. సినిమాకు రెహమాన్ సంగీతం గొప్ప అదనపు బలమని, ఆయన మ్యూజిక్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా 'పెద్ది' రిలీజ్ డేట్‌పై వినిపిస్తోన్న రూమర్లకు మేకర్స్ చెక్ పెట్టారు. రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా చేసిన ట్వీట్‌లో ఈ మూవీని మార్చి 27న రిలీజ్ చేయబోతున్నట్లు మరోసారి ప్రకటించడంతో వాయిదా రూమర్లకు చెక్ పెట్టినట్లయింది. 'గేమ్ ఛేంజర్' వంటి డిజాస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్‌తో పాటు 'చికిరి చికిరి' పాట ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యనికి తగ్గ ఫోక్ టచ్, ఎనర్జిటిక్ రిథమ్, రామ్ చరణ్ మాస్ లుక్, బాడీ లాంగ్వేజ్ అన్నీ కలిసి ఈ పాటను చార్ట్‌బస్టర్‌గా మార్చాయి. సోషల్ మీడియాలో ఈ సాంగ్ రీల్స్, షార్ట్ వీడియోల రూపంలో వైరల్ అవుతూ 'పెద్ది'పై నమ్మకాన్ని మరింత బలపరిచింది.

ఈ స్పందనతో సినిమా కంటెంట్ పరంగా కూడా బలంగా ఉండబోతోందన్న అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది. ఇక అభిమానులకు మరో శుభవార్త ఏమిటంటే, సంక్రాంతికి సెకండ్ సింగిల్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారన్న టాక్ గట్టిగా వినిపిస్తోంది.


# ఎమోషనల్ స్పీచ్!

కోలీవుడ్‌లో ఈ సంక్రాంతి (పొంగల్) సీజన్ బాక్సాఫీస్ పోరు కేవలం సినిమాల మధ్యనే కాకుండా అభిమానుల మధ్య కూడా హాట్ వార్‌లా మారింది. ఈ నేపథ్యంలో హీరో శివకార్తికేయన్ నటించిన తాజా చిత్రం 'పరాశక్తి' ఇప్పటికే భారీ చర్చను రేపుతోంది. ప్రముఖ దర్శకురాలు సుధా కొంగర తెరకెక్కించిన ఈ పొలిటికల్ డ్రామా 1960ల నాటి మద్రాస్ నేపథ్యంతో, హిందీ వ్యతిరేక ఉద్యమం చుట్టూ సాగనుంది.

ఈ చిత్రంలో శ్రీలీల కథనాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని జీవీ ప్రకాష్ కుమార్ అందించారు. కంటెంట్ ఓరియెంటెడ్ కథ, బలమైన క్యాస్టింగ్, టెక్నికల్ టీమ్ కారణంగా 'పరాశక్తి'పై మొదటి నుంచే అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా జనవరి 10న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇదిలా ఉండగా, 'పరాశక్తి' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శివకార్తికేయన్ చేసిన ఎమోషనల్ స్పీచ్ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వేదికపై ఆయన తనపై, తన కుటుంబంపై జరుగుతున్న సోషల్ మీడియా సైబర్ దాడుల గురించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "నా కెరీర్‌లో ఎన్నో పెయిడ్ సైబర్ అటాక్స్ చూశాను. కానీ ఈసారి హద్దులు దాటి నా కుటుంబాన్ని కూడా వివాదాల్లోకి లాగుతున్నారు. ఇది చాలా బాధాకరం" అంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ సమయంలో వేదిక కింద కూర్చున్న ఆయన భార్య ఆర్తి ముఖం చిన్నబోగా మారగా, తల్లి రాజీ దాస్ కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్నవారిని కలచివేసింది.తన తల్లిని ఉద్దేశిస్తూ శివకార్తికేయన్ చేసిన వ్యాఖ్యలు ఈ ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచాయి. "మా అమ్మ నన్ను అడిగిందొ ఇలాంటి సమయంలో మనకు ఎవరున్నారు అని. కానీ ఇప్పుడు నేను ఆమెకు ధైర్యంగా చెబుతున్నానొ నన్ను ప్రేమించే లక్షలాది మంది అభిమానులు నా వెనుక ఉన్నారు" అని అన్నారు. ఈ మాటలతో ఆయన తల్లి కన్నీళ్లు తుడుచుకుంటూ గర్వంగా నవ్వడం ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేసింది. ఈ సీన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# శరవేగంగా షూటింగ్..



ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న పీరియాడిక్ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యంత భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే సినిమాగా ఈ చిత్రం నిలుస్తుందని మేకర్స్ ధీమాగా చెబుతున్నారు. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎన్టీఆర్ ఆర్ట్స్ సమర్పిస్తోంది. హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ నటిస్తుండగా, సినిమాటోగ్రఫీ బాధ్యతలను భువన గౌడ నిర్వర్తిస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఇంటెన్స్ యాక్షన్, ఎమోషనల్ డ్రామా ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనున్నాయి.ఈ సినిమా ప్రారంభమైనప్పటి నుంచి షూటింగ్ అప్‌డేట్స్ విషయంలో కొంత నిశ్శబ్దం నెలకొనడంతో అభిమానుల్లో అనేక సందేహాలు తలెత్తాయి. ఒక దశలో ప్రాజెక్ట్ మధ్యలో ఆగిపోయిందన్న ప్రచారం కూడా బలంగా వినిపించింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ టేకింగ్‌పై ఎన్టీఆర్ అసంతృప్తిగా ఉన్నాడని, ఇద్దరి మధ్య విభేదాల వల్లే షూటింగ్ నిలిచిపోయిందని ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇదే సమయంలో ఎన్టీఆర్ మరో ప్రాజెక్ట్ 'దేవర 2'పై కూడా ఇలాంటి కథనాలు రావడంతో అభిమానులు మరింత ఆందోళనకు గురయ్యారు.అయితే ఆ పుకార్లన్నింటికీ చెక్ పెడుతూ, 'డ్రాగన్ యూనిట్ ఇటీవలే మళ్లీ షూటింగ్ ప్రారంభించింది. రుక్మిణీ వసంత్ ఈ షెడ్యూల్‌లో జాయిన్ కావడంతో షూటింగ్ వేగం పుంజుకుంది. ఇక కథ విషయానికి వస్తే, 1969 కాలంలో చైనా, భూటాన్, భారతదేశ సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో ఈ కథ సాగుతుందని తెలుస్తోంది. దేశభక్తి, రాజకీయ ఉద్రిక్తతలతో పాటు తల్లి సెంటిమెంట్ ఈ చిత్రంలో కీలకంగా ఉంటుందట. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ తల్లి పాత్రలో సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ నటిస్తున్నట్లు సమాచారం.

# ఫస్ట్ లుక్ విడుదల



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్‌లో అగ్ర కథనాయికగా తనదైన గుర్తింపు సంపాదించిన సమంత, సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లు, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి వెబ్ సిరీస్‌లతో బాలీవుడ్, ఓటీటీ మార్కెట్‌లోనూ తన స్థాయిని చాటుకుంది. ఇదే సమయంలో వ్యక్తిగత జీవితంలోనూ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన సమంతపై ఇటీవల రెండో పెళ్లి అంశానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. ఇప్పటికే నిర్మాతగా కూడా అడుగులు వేసిన సమంత, తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో కనిపించిన ఆమె నుంచి పూర్తి స్థాయి థియేట్రికల్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మా ఇంటి బంగారం ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ సినిమాకు సంబంధించిన తాజా పోస్టర్‌ను సమంత స్వయంగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సమంతఉనందినీ రెడ్డి కాంబినేషన్‌లో మూడో చిత్రం కావడం విశేషం. 'ఓ బేబీ' తర్వాత ఈ జోడీ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తాజా మాస్ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో ఈసారి ఆమె పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి విరుద్ధంగా, ఈ సినిమాలో క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో సమంత కనిపించబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా జనవరి 9న ఉదయం 10 గంటలకు ఈ సినిమా టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. "మీరు చూస్తూ ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది" అనే క్యాప్షన్‌తో సమంత ఈ పోస్టర్‌ను షేర్ చేయగా, అభిమానులు 'క్వీన్ ఈజ్ బ్యాక్ణ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చాలా కాలంగా ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో ఈ సినిమా ఆగిపోయిందేమోనని అనుకున్న అభిమానులకు ఈ పోస్టర్ సాలిడ్ రిలీఫ్ ఇచ్చింది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.